
## కేవీపీకి చల్లా నరసింహారెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి1:**మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావును రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేం దుకు గురువారం హైదరాబాద్‌లోని కేవీపీ నివాసానికి వెళ్లిన ఆయన, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై వారు కొద్దిసేపు చర్చించారు. కేవీపీ నరసింహారెడ్డికి భవిష్యత్ కార్యక్రమాల్లో దిశానిర్దేశం చేశారు.

## డిప్యూటీ సీఎం భట్టికి చల్లా నరసింహారెడ్డి శుభాకాంక్షలు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),జనవరి1:**తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లును రాష్ట్ర టియుఎఫ్ఐడిసీ (తెలంగాణ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) చైర్మన్ చల్లా నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.నూతన సంవత్సరం సందర్భంగా గురువారం ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎంను కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై వారు స్వల్పసేపు చర్చించినట్లు సమాచారం. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం సాగిస్తున్న ప్రస్థానంలో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా నరసింహారెడ్డి పేర్కొన్నారు.